క్లుప్తంగా

వ్యర్థాలను తొలగించాలి



సెగిడివీధి సమీపంలో పోతుల గెడ్డలో పేరుకు పోయిన వ్యర్థాలు

పాలకొండ రూరల్: స్థానిక గారమ్మ కాలనీ – సెగిడివీధి శివారులో ఉన్న మినీ వంతెన దిగువ భాగంలో పేరుకుపోయిన వర్థాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పోతులగెడ్డలో చెత్త, పిచ్చిమొక్కలు అధికమై మురుగు నిలిచిపోతుందని, దీని కారణంగా ఈ కాలువ ద్వారా సాగు భూములకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చెత్త, మురుగు నిల్వ ఉండటంతో దుర్వాసన, దోమలు వృద్ధి చెంది అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సర్వేకు సహకరించాలి

పాలకొండ రూరల్: పట్టణ పరిధిలో జరుగుతున్న సమగ్ర భూసర్వే కార్యక్రమానికి భూయజమానులు, హక్కుదారులు, రైతులు సహకరించాలని తహసీల్దార్ పి.సోమేశ్వరరావు అన్నారు. వీరఘట్టం రహదారిలో శనివారం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. రీసర్వే జరుగుతున్న తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో ప్రక్రియ పూర్తి చేయాలంటే భూహక్కుదారులు సహకరించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూముల రీసర్వే చేపట్టిందన్నారు. సర్వే పూర్తయిన తరువాత భూ వివాదాలకు ఇక అవకాశం ఉండదని పేర్కొన్నారు. దీన్ని అంతా గుర్తించి భూముల రీసర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బి.బుచ్చయ్య, మొబైల్ డిప్యూటీ తహసీల్దార్ పి.సన్యాసిరావు, మండల సర్వేయరు పి.వెంకటరావు, వీఆర్‌వో బలివాడ సాయి, రామారావు, సహాయ సర్వేయర్లు గణేష్, నాగరాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

తాలాడలో పొలంబడి



విత్తన శుద్ధి పద్ధతి తెలియజేస్తున్న ఏఏ ఎలీసా

భామిని: మండలంలోని తాలాడలో ఎంఏవో కొర్ను సింహాచలం సారథ్యంలో వైఎస్సార్ పొలంబడి శనివారం నిర్వహించారు. ఖరీఫ్ వరి పంటలపై పలు సూచనలు చేశారు. సర్పంచ్ వలరౌతు ప్రభావతి, వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షురాలు వలరౌతు రవణమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి విత్తన శుద్ధి, మొలక శాతం గుర్తింపు విధానంపై వివరించారు. ఘనసర ఏఏ గొర్లె ఎలీసా, ప్రకృతి వ్యవసాయ టీఏ గోవిందరావు, రైతులు పాల్గొన్నారు.

డెంగీని తరిమికొడదాం



దోనుబాయిలో డెంగీ మాసోత్సవ ర్యాలీ

సీతంపేట: డెంగీని తరిమి కొడదామని మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్‌రావు అన్నారు. దోనుబాయిలో డెంగీ మాసోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే మురుగు కాలువలు లేకుండా చూడాలన్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిగులు సీట్లకు 5న ప్రవేశ పరీక్ష

భామిని: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌లో 7, 8, 9 తరగతులలో మిగులు సీట్లలో చేరేందుకు ఈ నెల 5న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ ఆర్.శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది గంటలకు విద్యార్థులు స్టడీ, ఆధార్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులే హాజరు కావాలన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన



చినఖేర్జిలలో గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న డీటీసీఓ సైయ్యం, వైద్యుడు అరుణ్‌కుమార్‌నాయుడు

కొమరాడ: కొమరాడ, చినఖేర్జిల గ్రామాల్లో స్థానిక పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అరుణ్‌కుమార్ నాయుడు ఆధ్వర్యంలో లెప్రసీ వ్యాధిపై శనివారం అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డీటీసీవో డాక్టర్ సైయ్యాం ఇంటింటికి వెళ్లారు. గర్భిణులకు రక్తహీనత లేకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ‘జగనన్న సురక్ష’

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కురుపాం: ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. కురుపాం సచివాలయం 1లో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 70 సమస్యలను ప్రజలు విన్నవించగా ఆయా సమస్యలను పరిష్కరించి ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక మంచి వేదికన్నారు. ఇందులో 11 అంశాలు పొందుపరిచారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల కోసమే ఉందని ఆమె గుర్తు చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి ప్రజా కార్యక్రమం చేపట్టలేదని ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కురుపాం గ్రామ సర్పంచ్ గార్ల సుజాత, ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ గొర్లి సుజాత, ఎంపీటీసీలు వెలమల బంగారునాయుడు, గొడు సంతోషరాణి, మండల కన్వీనర్ ఇంటికుప్పల గౌరీశంకరరావు, జిల్లా కో ఆప్షన్ షేక్ నిషార్, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ గవర విజయ్, ఉప సర్పంచ్ ఆదిల్, రెవెన్యూ శాఖకు చెందిన హెచ్‌డీటీ బి.నాగేశ్వరరావు, కురుపాం ఆర్ఐ కరుణాకర్‌రావు, కురుపాం – 1 సచివాలయం కార్యనిర్వహణాధికారి కె.చంద్రశేఖర్‌రావు, వీఆర్‌వో మహేంద్ర, బియ్యాలవలస వీఆర్ఓ రవికుమార్, నీలకంఠాపురం సర్పంచ్ మన్మధరావు పాల్గొన్నారు.

‘జగనన్న సురక్ష’ ఓ నూతన అధ్యాయం : ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగేలా ముఖ్యమంత్రి నూతనంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఓ నూతన అధ్యాయమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. వీరఘట్టం మండలం రేగులపాడు, చలివేంద్రి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కళావతి శనివారం ప్రారంభించారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను కూడా దీని ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఎమ్మెల్యే సూచించారు. సమస్యల పరిష్కారం కోసం కొద్ది రోజులుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కళావతి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, వైస్ ఎంపీపీ పత్రి విజయకుమారి, సర్పంచ్‌లు మెరుగుల భవానీ, చంద్రమౌళీశ్వరరావు, శిర్లాపు సుదర్శనరావు, ఎంపీటీసీ పోరెడ్డి వెంకటనాయుడు, ఎంపీడీవో జయంత్‌ప్రసాద్, ఆర్.ఐ మారితీరావు పాల్గొన్నారు.

అర్హులకు చేరువగా ప్రభుత్వ సేవలు : జేసీ

గుమ్మలక్ష్మీపురం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు ప్రభుత్వ సేవలు చేరువయ్యాయని పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష క్యాంపు శనివారం గుమ్మలక్ష్మీపురం గ్రామ సచివాలయం వద్ద తహసీల్దార్ జె.రాములమ్మ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.గౌరీశంకరరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, వైస్ ఎంపీపీ నిమ్మక శేఖర్, ఈఓపీఆర్‌డి జగదీష్ కుమార్ తదితరులున్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి : పీవో

పాలకొండ: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీతంపేట ఐటీడీఏ పీవో కల్పనా కుమారి అన్నారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు ఈ కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ఈ సచివాలయం పరిధిలో 488 మంది పలు సేవల కోసం దరఖాస్తు చేసుకోగా 484 సేవలను వెంటనే పరిష్కరించారు. కమిషనర్ సర్వేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో తహసీల్దార్ పి.సోమేశ్వరరావు, డీఎల్‌డీవో వివి.గోపాలకృష్ణ, డీఎల్‌పీవో రామదాస్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని జంపరకోట సచివాలయం పరిధిలో ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.



కురుపాం: జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



వీరఘట్టం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి



గుమ్మలక్ష్మీపురం: జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ గోవిందరావు



జియ్యమ్మవలస: దంగబద్రలో ధ్రువపత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ సీతారామయ్య, సివిల్ సప్లై డీఎం నాయక్



పాలకొండ: పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పర్యవేక్షణ చేస్తున్న ఐటీడీఏ పీవో కల్పనాకుమారి



భామిని : ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎంపీడీఓ చంద్రరావు, జేసీఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, డీటీ శేఖరం



సీతంపేట: జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు



గరుగుబిల్లి: రావుపల్లిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రామారావు



వీరఘట్టం: చలివేంద్రిలో విద్యార్థికి కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న డ్వామా పీడీ కిరణ్‌కుమార్



పాలకొండ: కొండాపురం గ్రామంలో ధ్రువపత్రాలు అందిస్తున్న తహసీల్దార్, డీఎల్‌డీవో తదితరులు

జగన్ పాలనకు జనం జేజేలు

- ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు జనం జేజేలు కొడుతుండడం సంక్షేమ పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని రేగులపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కళావతి పాల్గొన్నారు. గత నాలుగేళ్లలో వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ పథకం, బడికి పిల్లల్ని పంపించే ప్రతీ తల్లి ఖాతాలో రూ.15 వేలు పడుతున్న అమ్మ ఒడి పథకం తదితర అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఎంత లబ్ధి పొందారో గ్రామస్తులకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రతీ ఒక్కరినీ అడిగి తెలుసుకున్నారు. ఒక పక్క ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ... మరో పక్క ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార మార్గాలకు భరోసా ఇచ్చారు. ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ పత్రి విజయకుమారి సర్పంచ్ మెరుగుల భవానీ, చంద్రమౌళీశ్వరరావు, దమలపాటి ఉమామహేశ్వరరావు, ఆదినారాయణ, ధనుంజయ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.



రేగులపాడులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కళావతి

అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయం

మక్కువ: అర్హులందరినీ గుర్తించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాల లబ్ధిని చేకూర్చడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని కలెక్టర్ నిషాంత్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటభైరిపురం, డి.శిర్లాం గ్రామాలలో ఎంపీడీవో సీహెచ్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ నిషాంత్‌కుమార్, ఐటీడీఏ పీవో విష్ణుచరణ్, జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గతనెల 24వతేదీన వలంటీర్లు ఇంటింటికి వెళ్లి, క్యాంపుల సమాచారాన్ని అందించి, వ్యక్తిగత వివరాలు సేకరించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక క్యాంపులకు సంబంధించి 11రకాల ప్రధాన ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలను వసూలు చేయకూండా అందించనున్నట్లు చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమం ఈనెల 31వ తేదీవరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సచివాలయాల వద్ద అధికారులు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి అందే వినతులు సత్వరమే పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మరడ వెంకటరత్నం, గేదెల రాధిక, ఎంపీటీసీ అప్పలనాయుడు, తహసీల్దార్ సూర్యనారాయణ, ఈఓపీఆర్‌డీ దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటభైరిపురంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ నిషాంత్ కుమార్

పెదపెంకిలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

బలిజిపేట: బలిజిపేట పీహెచ్‌సీ పరిధిలో ఉన్న పెదపెంకి గ్రామంలో వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి శనివారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో 60మందికి, కేంద్రం వద్దకు రాలేనివారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలందజేశారు. ఆరోగ్యరీత్యా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటివద్దకే వైద్యులు వచ్చి సేవలు అందిస్తారని వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల వద్దకు వెళ్లి చిన్నారులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కదలలేని రోగులకు ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. రక్తలేమితో బాధపడుతున్న ఇద్దరిని గుర్తించి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఐరన్ సుక్రోజ్ ఇచ్చారు. ఎనీమియాతో బాధపడుతున్నవారిని చూసి పోషకాహారం అధికంగా ఉన్న ఆహారం, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎస్‌వీ రమణ, ఎంఎల్‌హెచ్‌పీ సత్య, తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి

ఘనంగా డాక్టర్స్ డే



కేక్ కట్ చేస్తున్న సూపరింటెండెంట్, ఆర్ఎంవో తదితరులు

సీతంపేట: స్థానిక ఏరియా ఆస్పత్రిలో శనివారం ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను కొనియాడారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న వైద్యసిబ్బందిని అభినందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంవో గౌరీశంకర్, వైద్యాధికారులు వెంకటరావు, ఉష తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవల్లో ముందంజలో ఉండాలి

పార్వతీపురంటౌన్: ప్రజలకు సేవలు అందించడంలో ముందజలో ఉండాలని 104 నోడల్ అధికారి డాక్టర్ వినోద్ అన్నారు. 108,104,102 సేవలు ప్రారంభించి నేటికి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులంతా మూడవ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గల సిబ్బంది అంకిత భావంతో పని చేయడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ మన్మథ నాయుడు, 104 జిల్లా మేనేజర్ దుర్గాప్రసాద్, జిల్లా ఫ్లీట్ మేనేజర్ భాస్కరరావు, 108,104 ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్‌లు విజయ్‌కుమార్, గిరిబాబు, రాజశేఖర్, ప్రశాంత్, అత్యవసర వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి పాటుపడదాం

- వైఎస్సార్‌సీపీ మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు

జియ్యమ్మవలస: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అందరం కలసి పాటుపడదామని పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అన్నారు. చినమేరంగిలోని తన స్వగృహంలో జిల్లా అనుబంధ కమిటీ అధ్యక్షులతో శనివారం సమావేశం నిర్వహించారు. పార్టీ అనుబంధ విభాగాలను వీలైనంత తొందరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందాయని వాటిని ప్రజల దృష్టికి తీసుకువెళ్దామన్నారు. రానున్న రోజులు అత్యంత కీలకం అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఉరిటి రామారావు, డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు, శెట్టి నాగేశ్వరరావు, అంధవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ జిల్లా అనుబంధ సభ్యులతో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు

రోగులకు మరింత మెరుగైన సేవలు

వీరఘట్టం: రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ హెల్త్ క్లినిక్స్ నేడు ప్రజా వైద్యశాలలుగా మారాయని, రోగగ్రస్తులను అక్కున చేర్చుకుంటున్నాయని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. జాతీయ సికిల్‌సెల్ ఎనీమియా నివారణలో భాగంగా శనివారం వండవ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలను ఎమ్మెల్యే కళావతి ప్రారంభించారు. రక్తహీనత ఉన్నవారు వెంటనే ఇక్కడ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సికిల్‌సెల్ ఎనీమియా నిర్ధారణ అయితే అటువంటి వారికి ప్రభుత్వం ప్రతీ నెలా రూ.10 వేలు పింఛను అందజేస్తుందని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మిడితాన కళ్యాణి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కళావతి

5న మోడల్‌స్కూల్ పరీక్ష

మక్కువ: మండలంలోని ములక్కాయవలస మోడల్‌స్కూల్‌లో 7,8,9వతరగతుల్లో విద్యార్థులు చేరేందుకు మిగులు సీట్లకు ఈనెల 5వతేదీన ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.స్వర్ణలత శనివారం తెలిపారు. 5వతేదీన ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డుతో పరీక్షకు హాజరుకావాలని సూచించారు. ఇంకా ఏవైనా సందేహాలుంటే ఫోన్ 7032996553 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

పార్వతీపురంటౌన్: అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పార్వతీపురం పురపాలక సంఘం 29వ వార్డు పరిధిలో ఉన్న రామాపురం కాలనీలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకురాలు శోభా హైమావతి, మున్సిపల్ వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్‌లు యడ్ల త్రినాథ, అర్ చిన్నంనాయుడు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు